ఎందుకు కృపరాదు శ్రీరామ.. నేనేమి చేసితినయ్య శ్రీరామ... ॥ 2 ॥

గతి నీవే యనుకొంటి శ్రీరామ.. నా వెత మాంపవయ్య శ్రీరామ ॥ 2 ॥

చేపట్టి రక్షించవేల శ్రీరామ.. నా ప్రాపు నీవేనయ్య శ్రీరామ ॥ 2 ॥

ఎందుకు కృపరాదు శ్రీరామ.. నేనేమి చేసితినయ్య శ్రీరామ... ॥ 2 ॥

అయ్యయ్యో నా నేరమేమి శ్రీరామ.. నా కుయ్యాలింపవయ్య శ్రీరామ ॥ 2 ॥

ఇంక నీ దయ రాకుంటె శ్రీరామ... సంకట మెటుతీరు శ్రీరామ ॥ 2 ॥

ఎందుకు కృపరాదు శ్రీరామ.. నేనేమి చేసితినయ్య శ్రీరామ... ॥ 2 ॥

ఏండ్లు పండ్రెండాయె శ్రీరామ.. నీ కండ్లకు పండుగె శ్రీరామ ॥ 2 ॥

వాసియౌ భద్రాద్రి వాస శ్రీరామ.. రామ దాసుని విడువకు శ్రీరామ ॥ 2 ॥

ఎందుకు కృపరాదు శ్రీరామ.. నేనేమి చేసితినయ్య శ్రీరామ... ॥ 2 ॥

ఏమి చేసితినయ్య శ్రీరామ...

ఏమి చేసితినయ్య శ్రీరామ...

ఏమి చేసితినయ్య శ్రీరామ...

ఏమి చేసితినయ్య శ్రీరామ...

www.telugulyrics.org